

బహుభాషావేత్త, చరిత్రకారుడు,
సంఘ సంస్కర్త, హేతువాది, వ్యవహారిక
భాషోద్యమానికి మూలపురుషుడు
- గిడుగు వెంకట రామమూర్తి


# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 సంచిక : 17 ఎడిటర్ : నరేష్ సాకే వారసంచిక ( 01-11-2020 ) పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


## మంత్రి అనిల్ కుమార్ ను బర్తరఫ్ చేయాలి

### వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేంద్రసింగ్ ను అవమానించడం దారుణం

### “ జలబిరదారి ” జాతీయ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ డిమాండ్




విశాఖపట్నం ( జనస్వరం ) : పత్రికా సమావేశంలో బొలిశెట్టి సత్యనారాయణ గారు మాట్లాడుతూ శ్రీశైలం డ్యాం వద్ద ఏర్పడిన కుంట ( ప్లన్జ్ పూల్) ఈ విషయంలో 11 నెలల క్రితం డాక్టర్ రాజేంద్ర సింగ్ (వాటర్ మాన్ ఆఫ్ ఇండియా) శ్రీశైలం డ్యామ్ దిగువ భాగాన ఏర్పడిన కుంటను తక్షణం పూర్తి చేయాలి. తద్వారా కుంట నుంచి డ్యామ్ వైపు పోకుండా విస్తరించకుండా ఆపాలి. లేకుంటే శ్రీశైలం డ్యామ్ కి ముప్పు వాటిల్లవచ్చు. అదే జరిగితే ఆంధ్రప్రదేశ్లో చాలా భాగం ముంపుకు గురై ప్రాణ నష్టం, పంట నష్టం మరియు అపార ఆస్తినష్టం కలిగిస్తుందని అటువంటి విపత్కర పరిస్థితి నుండి ఆంధ్రప్రదేశ్ ని కాపాడమని అలాగే ఈ శ్రీశైలం డ్యాం తెలంగాణకు కూడా నీటిని అందిస్తుంది. కాబట్టి తెలంగాణ ప్రజలు కూడా ఇబ్బందులకు గురి కాకుండా చూడండని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నవంబర్ 19 2019లో ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా ద్వారా నివేదించారు. ఆనాడు నీటి పారుదల శాఖ మంత్రి మీడియా సమావేశం నిర్వహించి శ్రీశైలం డ్యామ్ గాని దిగువనున్న ప్రాంతానికి ఎటువంటి నష్టం లేదు. ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేయొద్దని డాక్టర్ రాజేంద్ర సింగ్ గారిని ప్రజల ముందు దోషిగా చిత్రించడానికి విష ప్రయత్నం చేశారు. తర్వాత డాక్టర్ రాజేంద్ర సింగ్ గారి సూచనల మేరకు బొలిశెట్టి సత్యనారాయణ గారు ( వివరాలు 4 లో )

## రైతన్నను ఆదుకోవాలి...



న్యూస్ ( జనస్వరం ) : భారీ వర్షాలు, వరదల మూలంగా నష్టపోయిన రైతులు తమ పంటలను పూర్తిగా నష్టపోవడం దురదృష్టకరం. ఖరీఫ్ సీజన్ లో పెట్టుబడి పెట్టిన ప్రతి పైసా నీటి పాలైంది. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం లేదు. నష్టం అంచనాలను రూపొందించే ప్రభుత్వం పరిహారాన్ని అందించడంలో ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోంది. గత ఏడాది జరిగిన నష్టానికి సంబంధించిన పరిహారం ఇప్పటికీ కూడా చెల్లించలేదని రైతాంగం ఆవేదన చెందుతున్నారు. ఈసారి పరిహారం ఎప్పటికి వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. భారీ వరాలు, వరదలకు తీవ్రంగా ప్రభావితం అయిన కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాలలో జనసేన నాయకులు పర్యటించి ముంపులో ఉన్న పొలాలను పరిశీలించి, రైతులను పరామర్శించారు. ఇందుకు సంబంధించిన వివరాలను తెలియచేశారు. ప్రాథమిక అంచనాల ప్రకారమే 2.71 లక్షల ఎకరాల్లో పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలోనే పంటలు నష్టపోయి ఉంటాయని క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్ళిన నాయకులు తెలియచేశారు. ప్రధానంగా వరి పంట నీట మునిగి కుళ్లిపోతోంది. ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల్లో వరి సాగు చేసినవారి ( వివరాలు 3 లో )

## హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్ ను అభివృద్ధి చెయ్యండి : టెక్కలి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ కణితి కిరణ్ కుమార్




శ్రీకాకుళం (జనస్వరం) : టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలం హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్ ను నేడు జనసేన టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ కణితి కిరణ్ కుమార్ గారు సందర్శించి పరిసరాలను పరిశీలించడం జరిగింది. 16 వ నంబర్ జాతీయ రహదారికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ ఈ రైల్వేస్టేషన్ అభివృద్ధికి అస్సలు నోచుకోలేదని కనీస సౌకర్యాలు అయిన తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, స్టేషన్ కు సరైన రహదారి, సరైన వీధి దీపాలు కూడా లేకుండా అభివృద్ధికి ఆమడదూరంలో ఉండడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రైల్వేస్టేషన్ కనుక అబివృద్ధి చెంది ప్రధాన రైళ్లు ఆగితే చుట్టుపక్కల దాదాపు 47 గ్రామాల ప్రజలకు రైతులకు మరియు వాణిజ్యపరంగా కూడా చాలా ఉపయోగపడుతుంది. 1946 లో స్వాతంత్ర్యం రాకముందే ఉత్తమ రైల్వేస్టేషన్ గా అవార్డ్ పొందిన ఘన చరిత్ర ( వివరాలు 4 లో )

## ధర్మవరం జనసేన ఇంచార్జ్, పార్టీ PAC సభ్యులు మధుసూధన్ గుప్తా హౌస్ అరెస్ట్, ఖండిస్తున్న జనసేన నాయకులు



అనంతపురం (జనస్వరం) : మర్రిమేకులపల్లి లో చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామంలో నష్టపరిహారం చెల్లించకుండానే అధికారులు ఇళ్లను కూల్చివేయడం దారుణం. అంతేకాకుండ ఇళ్లల్లో మనుషులు ఉండాగానే జేసీబీలతో ఇళ్లను కూల్చుతూ రౌడీ, ఫ్యాక్షన్ పాలనను పునరావృతం చేస్తుంది ఈ వైసిపి ప్రభుత్వం. ఈ ఘటనలో మూడు ఏళ్ళు కల చిన్నారి తీవ్ర గాయాల పాలు అయ్యారు. ఆ గ్రామ ప్రజలకు మరియు తీవ్ర గాయాలు ఐన చిన్నారి కుటుంబానికి అండగ నిలబడటానికి వెళతున్న చిలకం మధుసూదన్ రెడ్డి గారిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ అక్రమ హౌస్ అరెస్టు ని తీవ్రంగ ఖండిస్తున్నామన్నారు.

## రామచంద్రాపురం నియోజకవర్గం ద్రాక్షారామ గ్రామంలో పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



తూర్పు గోదావరి ( జనస్వరం ) : రామచంద్రపురం నియోజకవర్గం ద్రాక్షారామ మెయిన్ రోడ్డు బస్టాండ్ దగ్గర విజయదశమి సందర్భంగా అమలాపురం పార్లమెంటరీ జనసేన పార్టీ MP అభ్యర్థి శేఖర్ గారు, రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ద్రాక్షారామ గ్రామ వాస్తవ్యులు శ్రీ కంచెర్ల వెంకటేశ్వరరావు గారి సహకారంతో ఏర్పాటు చేయడమైనది. జెండా ఆవిష్కరణ చేసి, కేకు కట్ చేశారు. జనసేన నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవరికి ఎక్కడ కష్టం వచ్చిన జనసేన పార్టీ గుర్తుకు వస్తోంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన వీరమహిళలు సరోజ పొలసపల్లి, ముత్యాల జయలక్ష్మి,పిల్లారమ్యజ్యోతి,జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో కళాకారులకు చేయూతనిచ్చిన జనసైనికులు, మెగాఫ్యాన్స్



కర్నూలు ( జనస్వరం ) : రంగస్థల కళాకారులకు జనసైనికులు, మెగాఫ్యాన్స్ సేవా సమితి తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్ రూ.5000/- చేయూత అందించారు. మండల కేంద్రమైన గోనెగండ్లలో మంగళవారం రోజు మెగాఫ్యాన్స్, జనసైనికులు మండల అధ్యక్షులు మాలిక్ అధ్యక్షతన రంగస్థల కళాకారుల చేయూత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ సాగర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కళాకారులు చరిత్రకారుల నాటకాలు మొదలుకొని సినిమా పాటలు మిమిక్రిలు చేసుకుంటూ జీవనం సాగించే వారి వెలుగుల జీవితాల్లో కరోనా రూపంలో చీకటి రోజులు వచ్చి జీవోనోపాధినే కాటు వేసిందని తెలిపారు. ప్రభుత్వం అన్ని రంగాలవారిని గుర్తించి రంగస్థల కళాకారులను విస్మరించిందని అన్నారు. గ్రామ మండల స్థాయి ఉత్సవాలలో రాజకీయ పార్టీల సమావేశాల్లో ప్రజలను యువతను తమ ( వివరాలు 3 లో )

## సంపాదకీయం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేద పిల్లలు కూడా చదవాలి అని పేదవారిని ఉద్ధరించాలని 'జగన్నన్న విద్యా కానుక' ను ప్రారంభించారు. 'జగన్న విద్యా కానుక' అనేది 10 వ తరగతి వరకు పాఠశాల పిల్లలకు ప్రభుత్వ పథకం, లక్షలాది మంది విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు, బూట్లు, సాక్స్, బెల్టులు మరియు పాఠశాల సంచులను సరఫరా చేస్తుంది. 42.3 లక్షల మంది విద్యార్థులకు విద్యార్థి కిట్లను అందించారు. దీని ధర ప్రభుత్వానికి ఏడాదికి 650 కోట్ల రూపాయలు, అనగా ఐదేళ్లకు 3250 కోట్లు..1,600/- ఖర్చుతో, ప్రతి విద్యార్థి కిట్‌లో మూడు జతల యూనిఫాం దుస్తులు, ఒక జత బూట్లు, రెండు జతల సాక్స్, ఒక బెల్ట్, ఒక సెట్ పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు మరియు పాఠశాల బ్యాగ్ ఉంటాయి. అమ్మ ఒడి కింద పేద పిల్లల తల్లులకు అని చెప్పి పాఠశాలకు పంపినందుకు రూ. 15 వేలు పంపిణీ చేశారు. అవి నిజంగా పేదవారికి అందాయా లేక అవి అందుకోడానికి జనాలు పేదవారీగా మారారా అనేది అందరికీ విదితమే. రూ . 6,500 కోట్ల రూపాయల అమ్మఒడి పథకం వల్ల 43 లక్షల మంది తల్లులు, వారి వల్ల ఒక రాజకీయ పార్టీ లబ్ధి పొందారు. నాడు-నేడు పథకం కింద 45,000 ప్రభుత్వ పాఠశాలలు పునరుద్ధరించబడతాయి అని చెప్పారు. ఇప్పటికీ 3600 కోట్లు ఖర్చు అయ్యింది.

అమ్మ ఒడి వల్ల ఎవరు బాగు పడ్డారు? సంక్రాంతి ముందు వేసే అమ్మ ఒడి ఆర్థికంగా ఉపయోగపడి అది వేసిన ముఖ్య ఉద్దేశం పక్క దారి పట్టింది. అప్పుడే విడుదల అయినా రెండు సినిమాలు బాగా లాభపడ్డాయి తప్ప, పేద తల్లులు పిల్లలని బడులకు పంపాలి అని చెప్పిన విషయం పూర్తిగా నీట కలిసింది. దానికి బదులు మనం ఒకసారి జనసేన మ్యానిఫెస్టోలో చూస్తే, ఒకటవ తరగతి నుంచి పీజీ వరకు ఉచిత విద్య, ఉచిత రవాణ సదుపాయం, విద్యార్థులకు డొక్కా సీతమ్మ పేరిట క్యాంటీన్లను ఏర్పాటు చేసిన నాణ్యమైన ఉచిత భోజనం, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఏర్పాటు, విద్యార్థుల తెలివితేటలను బయటకు తీయడానికి ఇంక్యుబేషన్ సెంటర్లు, ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేస్తాం. ఆ పదిహేను వేలల్లో ప్రతీ పైసా కేవలం విద్యకే, విద్యకు మాత్రమే ఉపయోగపడేది. నిజానికి విద్యార్థులకు కావాల్సింది ఉచితంగా ఇచ్చే పుస్తకాలు బ్యాగులు కాదు, అంత చదివాక దాని వల్ల సమకూరే ప్రయోజనాలు. పేదింటి విద్యార్థికి ఆర్థికంగా బలం చేకూరితే ఒక కుటుంబంతో పాటు, సమాజంలో BPL (Below poverty line) లో ఉండే ఒక కుటుంబం బయట పడినట్టు.

దీనికి తగట్టుగా జనసేన ఏది ఉచితం ఇవ్వాలో అది మాత్రమే ఉచితంగా ప్రకటించింది. మొన్న జరిగిన గ్రామ వాలంటీర్ల పరీక్షల్లో ఒక్కొక పరీక్షకి 300-400 రూ. ఫీజు గా తీసుకున్నారు. దీనిని కూడా జనసేన అన్ని పరీక్షలకు ఒకటే ఫీజు అని పేర్కొన్నది. కేంద్ర ప్రభుత్వం కూడా వచ్చే ఏడాది నుంచి CET ప్రక్రియలో భాగంగా అమలు చేయాలనే ఆలోచనలో ఉంది. ఇదే కాకుండా జనసేన మ్యానిఫెస్టోలో ఉన్న చాలా అంశాలు నూతన విద్యా ప్రణాళిక లో పరిగణలోకి తీసుకున్నామని స్వయంగా కేంద్ర మంత్రి చెప్పిన సంగతి విధితమే!

ఇక అసలు విషయానికి వద్దాం. ఇది శ్రీకాకుళం జిల్లాలో ఒక ఊరిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల. ఇందులో కేవలం రెండు గదులు

# విద్య ప్రామాణికమా? రాజకీయమా?




ఉంటాయి. ఎలాంటి మౌలిక సదుపాయాలు లేవు. కనీసం ఒక మూత్రశాల కూడా లేదు. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు బోధిస్తారు. ఇద్దరు మాష్టార్లు. ఉండే విద్యార్థులు సుమారు పది మంది. ఇప్పుడు ఇలాంటి పాఠశాలలు జిల్లాకి ఎన్ని ఉంటాయో ఒకసారి ఆలోచించండి. ఈ పాఠశాల ఉన్న ఊరు జనాభా సుమారుగా ఆరు వందల మంది. దురదృష్టవశాత్తు ఇలాంటి పాఠశాలలు జిల్లాకి చాలా ఉంటాయి. మండల, జిల్లా ఉన్నత పాఠశాలలు చాలా తక్కువ. నాడు నేడు కార్యక్రమం ఇలాంటి పాఠశాలల వరకు రాదు. పట్టణాలలో రోడ్డు పక్కన ఉన్న పాఠశాలలకు రంగులు వేయడంతో ఆగిపోతుంది.

అసలు బోధనే లేని ఇలాంటి పాఠశాలల్లో ఆంగ్ల బోధన ఎంతవరకు చెప్పగలరు ఒకసారి ఆలోచించండి. అయినా చాలా మంది అనుభవజ్ఞులు, పరిశోధకులు మాతృ భాష విద్యార్థి ఎదుగుదలకు, సృజానత్మకతకు ఎలాంటి అడ్డు కాదనీ చెప్తూనే వస్తున్నారు,"నా శరీరం యొక్క లయ నా మాతృభాషతో సమానం. ఈ లయలోనే నేను పవిత్రతను కనుగొంటాను, విశ్వంలో ప్రతిచోటా ఉన్న నా తల్లి వద్దకు తిరిగి రాగలను. మీ పిల్లలు వారి మాతృభాష యొక్క మూలాధారాలలో సరిగ్గా చదువుకునేలా చూడండి, ఆపై వారిని ఉన్నత విద్యా విభాగాలకు వెళ్లనివ్వండి" అని నల్ల సూరీడు నెల్సన్ మండేలా చెప్పిన మాటలు గుర్తు చేసుకుందాం!! అంతర్జాతీయ ప్రమాణాలు అనే నెపం పెట్టుకుని రాజకీయాలు చెయ్యడం తప్ప ఇందులో ఎలాంటి సదుద్దేశమూ లేదు. పాఠశాలల్లో, అది కూడా నిన్నటి వరకు తెలుగులో బోధించే ఉపాధ్యాయులు చెప్పే ఆంగ్ల బోధన వల్ల విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాలు అందుకుంటారు అని నేనైతే అనుకోవడం లేదు. అంతర్జాతీయ ప్రమాణాలు అంటే కేవలం ఆంగ్లం కాదు కదా!! కలుపుగోరుతనం, నాయకులకు ఉండే లక్షణాలు ఇవన్నీ ఉండాలి. మనం చూసే ఏ అంతర్జాతీయ సంస్థ అయినా అది ప్రపంచ బ్యాంక్ కావచ్చు, UNO కావచ్చు CEO లను దేశ విదేశాల నుంచి ఎన్నుకుంటారు. వాళ్లందరినీ కేవలం ఆంగ్లం చూసే ఎంచుకోరు కదా, ఇక్కడ ఎవరూ ఆంగ్ల మాధ్యమానికి వ్యతిరేకం కాదు, కానీ ఆ అవకాశం పూర్తిగా తల్లిదండ్రులకు విడిచిపెట్టాలి. అది పూర్తి స్వతంత్ర హక్కు, పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని నిర్మూలించి తల్లిదండ్రులకు వేరే అవకాశం లేకుండా చేసే ప్రయత్నం చేస్తుంది ప్రభుత్వం!!

ఇదంతా ఎందుకు అమెరికా వెన్నులో వణుకు పుట్టించిన చే గువేరా UNO స్పీచ్ అతను తన మాతృ భాషలోనే ఇచ్చాడు.మన దేశం నుంచి UNO కి వెళ్ళిన చాలా మంది తమ తమ మాతృ భాషలోనే తమ తమ భావాలని వ్యక్త పరుచుకున్నారు! కేవలం ఆంగ్లంలో చదివితే అంతర్జాతీయ ప్రమాణాలు, ర్యాంకులు, ఉద్యోగాలు వచ్చేస్తాయి అంటే GATE, IIT కోచింగులు ఎందుకో మరి వారే తెలియజేయాలి. ఇలా పదిమంది ఇరవై మంది విద్యార్థులు ఉండే పాఠశాలలకు విద్యా కానుక అని తమ స్వప్రయోజనాల కోసం పుస్తకాల పంపిణీ చేయడం ఎంత లాభం సమకూరుస్తుంది? ఆ పాఠశాలలో ఉండే ఇద్దరూ మాష్టార్లు పొద్దున్నే పాఠశాల తలుపులు తీసి అరుగు మీద కూర్చుని ఊర్లో ఉన్న పెద్ద మనుషులతో కలిసి రాజకీయాలు మాట్లాడుకుంటూ ఉన్న విద్యార్థులను స్వప్రయోజనాల కోసం వాడుకుంటూ, ఇంటి పనులకు వినియోగించుకుంటూ వాళ్ల భవిష్యత్తుని అంధకారంలోకి నెట్టేస్తున్నారు. వాళ్లకి బుద్ధి బాగుంటే ఒక రెండు ముక్కలు చెప్తారు, లేకపోతే ముందే సెలవు ప్రకటించి వెళ్ళిపోతారు. గట్టిగా ఏదైనా అడిగితే కులాన్ని తీసుకొస్తారు!

ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం పెట్టడం వల్ల పుస్తకాలు పంపిణీ చేయడం వల్ల అటెండెన్స్ పెరుగుతుందని చెబుతున్నారు. కానీ కనీస మౌలిక సదుపాయాలు లేకుండా, వసతులు లేకుండా, కనీసం మంచి బ్లాక్ బోర్డ్ లేకుండా, ఏ తల్లితండ్రులైన ఎలా చేరుస్తారు. ఇప్పుడు ఎంత పల్లెటూరైనా ఆ దగ్గరలో ఉండే చిన్న పట్నంలో ఖచ్చితంగా ఓ ప్రైవేట్ పాఠశాల ఉంటుంది. కష్టమో నష్టమో ఆ ప్రైవేటు పాఠశాలలో పిల్లల్ని చేర్చడానికి చూస్తారు తప్ప ఇలాంటి పాఠశాల పంపిస్తారా, కనీసం ఆ మాస్టార్ల చుట్టూ చేరి మాట్లాడే పెద్ద మనుషులు అయినా తమ పిల్లలను పాఠశాలల్లో చేరుస్తారు?? ఖచ్చితంగా చేర్పించారు. మరి ఈ ఆంగ్ల మాధ్యమం అని పుస్తకాల పంపిణీ అని బ్యాగులు షూ, బెల్టులు అని కోట్లు కోట్లు ఖర్చు పెట్టడంలో ఆంతర్యమేమిటి అనేది సగటు సామాన్యుడు గమనించాలి.

మన రాష్ట్ర ఆర్థిక శాఖ కాగ్ నివేదిక ప్రకారం పన్నెండు నెలల్లో ఖర్చు పెట్టాల్సిన మొత్తం కేవలం ఏడు నెలల్లో ఖర్చు చేశారు. కేవలం విద్య కోసం అమ్మ ఒడి కోసం ఒక సంవత్సరానికి 6,500 కోట్లు ఖర్చు చేశారు. పుస్తకాలని బ్యాగులని షూ లని సంవత్సరానికి సుమారుగా 650 కోట్లు అధిక ఖర్చు. ఇవేవీ బడ్జెట్లో పేర్కొన్న ఖర్చు కాదు, అదనపు ఖర్చు. వేరే పథకం నుంచి ఇటు తర్జుమా చేసిన ఖర్చు, కేంద్ర ప్రభుత్వం సర్వ శిక్ష అభియాన్ కింద పేర్కొన్న మొత్తం 60% ఇటు మల్లించి జగన్నన్న విద్యా కానుక, వైఎస్సార్ కిట్లు అని సొంత డబ్బా వేసుకోవడంతో నిజంగా పేద పిల్లల మీద ప్రేమ లేక ఇంకేమైనా విషయం ఉందా అనేది తెలుస్తుంది. విద్యార్థుల మీద అంత ప్రేమ ఉంటే డిజిటల్ లైబ్రరీలు, వ్యాయామ మైదానాలు, విద్యార్థులకు జిజ్ఞాస కలిగించే కార్యక్రమాలు చేపట్టాలి. అంతే కానీ, అకౌంట్ లోకి డబ్బులు వేశాం రోజూ బడికి రండి అంటే ఎవరు వస్తారు ?

బోధించడం బాధించడం లా అనుకుని పాఠశాలకు వెళ్లే ఉపాధ్యాయులు, కూర్చోవడానికి రాయడానికి సరైన సౌకర్యాలు లేని పాఠశాలలు, వర్షాలు గట్టిగా పడితే కారిపోయే పైకప్పు ఉన్న పాఠశాలలు, సరైన సైన్స్ ల్యాబ్ లు, శారీరిక శిక్షణ కోసం గ్రౌండ్లు లేని పాఠశాలల్లో పుస్తకాలు, షూలు, బ్యాగులు వాటి మీద మన రంగులు పక్కన అమాయకంగా ఒక చిరు నవ్వు ఉన్న ఫోటోలు ముఖ్యమా లేక ఏది ముఖ్యమో అనే అంశం ఎవరు ఎరుగకా కాదు! ఇంతవరకూ ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి బహుశా ఏ రాజకీయ నాయకుడు చేయనటువంటి విద్యా వ్యాపారం, విద్యతో రాజకీయాలు చూస్తున్నాం. దేశం కోసం అహర్నిశలు పాటు పడే, మరణం పొందేవరకు దేశం కోసం విద్యార్థుల కోసం పాటు పడిన భారతరత్న అబ్దుల్ కలాం లాంటి వారి పేరు మీద ఉన్న పథకాలని పేరు మార్చి ముఖ్యమంత్రి అవ్వడానికి ఎంతో దోహద పడిన వైఎస్సార్ పేరు పెడతారు. విద్యార్థుల కోసం చేసే పని కాబట్టి, 60% నిధులు కేంద్రం ఇచ్చింది కనుక దేశ ఉద్ధరానికి పాటు పడిన ఎందరో మహానుభావులు ఉన్నారు. వారి పేర్లు పెట్టొచ్చు!! అయినా ప్రజాస్వామ్యం అని ప్రతీ పంద్రాగష్టుకి నోరు తిప్పలేని, సరిగా పలకలేని తెలుగులో స్పీచులు ఇచ్చేకంటే దానికి మూలమైన "ప్రజల యొక్క, ప్రజల ద్వారా, ప్రజల కోసం" అనే మూల సిద్ధాంతాన్ని పెడచెవిని పెట్టి ప్రజలకి ధన ఆశ చూపించి జనాకర్షణ పథకాలతో అందలాన్ని అధికారాన్ని శాశ్వతం చేసుకోవాలి చూస్తే, ఆ వ్యక్తి లాభపడినా వ్యవస్థ మొత్తం కుప్పకూలి, మొదటి ఐదు స్థానాల్లో పోటీ పడిన రాష్ట్రం చివరి ఐదు స్థానాలకు పరిమితం అవుతుంది అని నాన్న మొహం చూసి కొడుకుకి మెజారిటీ కట్టబెట్టిన ప్రజలు తెలుసుకునే వరకు....!!

BY
నిర్వాణ వాసుదేవ్
ట్విట్టర్ ఐడి : @nirvaana_7

## రైతన్నను ఆదుకోవాలి

( మొదటి పేజీ తరువాయి )

పరిస్థితి దయనీయంగా ఉంది ఉద్యాన పంటలు వేసినవారు, కృష్ణా లంక భూముల్లో కూరగాయలు సాగు చేసేవారు, కడియం ప్రాంతంలో నర్సరీ రైతులు నష్టాల పాలయ్యారు. ఈ విపత్కర కాలంలో పెట్టుబడి రాయితీలు చెల్లిస్తాం, నష్టాలను లెక్కిస్తాం అనే ధోరణిని ప్రభుత్వం, పాలకులు విడిచిపెట్టాలి. రైతులు పెట్టిన పూర్తి పెట్టుబడిని పరిహారంగా చెల్లించాలి. తక్షణమే ఆ పరిహారం చెల్లిస్తే తదుపరి పంటకు రైతులు మానసికంగా సంసిద్ధులు అవుతారు. లేని పక్షంలో ఖరీఫ్ లో చేసిన అప్పులు తీర్చేందుకు కొత్త అప్పుల కోసం ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయే ప్రమాదం ఉంది. గత ఏడాది ప్రకృతి విపత్తుల మూలంగా నష్టపోయిన రైతులకు పెట్టుబడి రాయితీ చెల్లించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని వెల్లడిస్తోంది. ఆ నిధులు విడుదల చేస్తున్నామని ప్రకటనలు చేస్తున్నా ఇప్పటి వరకూ రైతుల ఖాతాల్లోకి మాత్రం సొమ్ములు వెళ్ళడంలేదు. వరద ముంపులో చిక్కుకుపోయిన వారికి రేషన్, పరిహారం చెల్లించడంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంలో మానవీయత లోపించింది. నివాసాలు నీట మునిగిపోయి బాధల్లో ఉన్నప్పుడూ నిత్యావసరాలు అందించి ఆదుకోకుండా వారం రోజులపాటు ముంపులో ఉంటేనే వాటిని అందిస్తామని చెప్పడం భావ్యం కాదు. ఈ మేరకు డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖ నుంచి వచ్చిన జీవో 19ని ఉపసంహరించుకోవాలి. వరద ముంపు బారినపడ్డ ప్రతి కుటుంబాన్ని ఆదుకొని... ఉపాధికి దూరమైన కాలానికి పరిహారం ఇవ్వాలి.

## పోలవరం ప్రాజెక్టు పై ప్రస్తుత పరిస్థితిపై ఖండించిన తూర్పు గోదావరి జనసేన నాయకులు



తూర్పు గోదావరి ( జనస్వరం ) : రాజమండ్రి లో జరిగిన ప్రెస్ మీట్ లో పోలవరం ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితుల పై జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు తూర్పు గోదావరి ఇంచార్జ్ లు పోలవరం పై మాట్లాడటం జరిగింది. ఈ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అడగటానికి కూడా భయపడుతుంది ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే కేంద్రం తో పోరాడి పోలవరం పూర్తి చేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాం అని తెలియజేయడం జరిగింది. ఓట్ల రాజకీయాలు కాకుండా ఇప్పటికైనా ప్రజల గురించి అయిన పరిపాలన అందించాలని ఈ ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. తూర్పుగోదావరి జిల్లా అన్ని నియోజకవర్గ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమం లో పి ఏ సి సభ్యులు పంతం నానాజీ గారు, పితాని బాలకృష్ణ గారు, శ్రీమతి మాకినీడి శేషుకుమారి గారు, DMR శేఖర్ గారు, కందుల దుర్గేష్, శెట్టిబత్తుల రాజబాబు గారు,వేగుళ్ల లీలా కృష్ణ గారు, తుమ్మల బాబు గారు,అత్తి సత్య నారాయణగారు, పాఠంశెట్టి సూర్య చంద్ర గారు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుడు చిలకం మధు హౌస్ అరెస్టు ను ఖండిస్తున్నాం : కదిరి ఇంచార్జ్ భైరవ ప్రసాద్



అనంతపురం ( జనస్వరం ) : ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలం మర్రి మేకలపల్లిలో చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామంలో నష్టపరిహారం చెల్లించకుండానే అధికారులు ఇళ్లను కూల్చి వేయడం దారుణం. అంతేకాకుండ ఇళ్లల్లో మనుషులు ఉండగానే జేసీబీలతో ఇళ్లను కూల్చుతూ రౌడీ, ఫ్యాక్షన్ పాలనను పునరావృతం చేస్తుంది ఈ వైసిపి ప్రభుత్వం. ఈ ఘటనలో మూడు సంవత్సరం కల చిన్నారి తీవ్ర గాయాల పాలు అయ్యారు. ఆ గ్రామ ప్రజలకు మరియు తీవ్ర గాయాలు ఐన చిన్నారి కుటుంబానికి అండగ నిలబడటానికి వెళతున్న ధర్మవరం జనసేన పార్టీ ఇంచార్జ్, PAC సభ్యులు శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి గారిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ అక్రమ హౌస్ అరెస్టుని తీవ్రంగ ఖండిస్తున్నాము. కనీసం పరామర్శించడానికి కూడ వెళ్లనివ్వకుండా పోలీసులు చేస్తున్నారంటే ప్రజాస్వామ్యాన్ని ఈ ప్రభుత్వం ఎంత ఖూనీ చేస్తోందో అర్థమవుతోంది. గ్రామప్రజలకు జనసేన పార్టీ అండగా ఉండి న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తుందని అలాగే చిలకం మధుసూదన్ రెడ్డి గారిని వెంటనే తీవ్రంగా నష్టపోయిన గ్రామాన్ని సందర్శించడానికి అనుమతి ఇవ్వాలి లేనియెడల రోడ్డు ఎక్కి ఆందోళనలు చేయవలసి వస్తుందని జనసేన పార్టీ కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ డిమాండ్ చేశారు.

## ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం యొక్క మోసపూరిత, నిర్లక్ష్య వైఖరికి బలైన కార్మికులకి జనసేన నాయకుల అండ



తూర్పు గోదావరి ( జనస్వరం ) : రామచంద్రపురం నియోజకవర్గం, ద్రాక్షారామ పట్టణానికి చెందిన రవిందర్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం యొక్క మోసపూరిత, నిర్లక్ష్య వైఖరికి బలై నేడు న్యాయం కోసం మూడు రోజులుగా కాకినాడ కలెక్టర్ ఆఫీస్ వద్ద దీక్ష చేస్తున్న కార్మిక సోదరులు వి రాంబాబు, కె సత్తి బాబు, వి సత్తిబాబు, వి నాగ వెంకట రాజు, పి రాంబాబు, కె సాయి బాబు, కె లక్ష్మణ్, పి వీరయ్య లను కలిసి వారికి మద్దతుగా జనసేన పార్టీ నాయకులు శ్రీ దేగల సతీష్ గారు సంఘీభావం తెలియజేయడం జరిగింది. 1947 పారిశ్రామిక వివాదాల చట్టాన్ని (1947 Industrial Disputes Act) ఉల్లంఘిస్తూ వివాదం సమసి పోకుండానే ఈ కార్మిక సోదరులను యాజమాన్యం ఎటువంటి ముందస్తు సమాచారం అందివ్వకుండా విధుల నుండి తీసివేయడమే కాకుండా మొన్న లాక్ డౌన్ లో తమ హక్కుల కోసం నిరశన తెలుపుతున్న వీరి పైన పోలీసు వారితో అక్రమ కేసులు బనాయించడం జరిగింది. డిస్ట్రిక్ట్ లేబర్ ఆఫీసర్ మరియు ఇతర సిబ్బంది కూడా యాజమాన్యంతో కుమ్మక్కై ఈ కార్మిక సోదరులను ఇబ్బంది పెట్టడం అనేది కొంచెం ఆశ్చర్యం కలిగించే అంశం. దీనిపైన ముందుందు ఎటువంటి కార్యాచరణ ప్రకటించినా జనసేన పార్టీ తరపున మద్దతు ఉంటుందని తెలిపారు.

## ఎమ్మిగనూరులో కళాకారులకు చేయూతనిచ్చిన జనసైనికులు, మెగాఫ్యాన్స్

( మొదటిపేజీ తరువాయి )

ఆట పాటలతో అలరిస్తూ బాధ్యతాయుతంగా కార్యక్రమాలకే వన్నె తెచ్చే కళాకారుల మనుగడ నేడు కరోనా దెబ్బతో అంతరించేలా వుందని ఆవేదన వ్యక్తంచేశారు. సమాజంలో వారు చేస్తున్న వృత్తిని ప్రభుత్వాలు గుర్తించి విపత్కర పరిస్థితుల్లో కళాకారులను ఆర్థికంగా అదుకోవాలన్నారు. అలాగే కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. ఇలాంటి పరిస్థితుల్లో అందరి వారిలా భావించే కళాకారులకు అందరు కలిసి మేము ఉన్నామంటూ ధైర్యాన్ని చేయూత రూపంలో ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మెగాఫ్యాన్స్ సేవా సమితి ఆధ్వర్యంలో చేసిన ఎన్నో సేవా కార్యక్రమాల్లో కళాకారులకు చేయూత అందించిన కార్యక్రమం గొప్ప కార్యక్రమంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగస్థల కళాకారులు కరుణాకర్, భాజావలి ఓంకార్, నాగముని, మురళీకృష్ణ, మెగా ఫ్యాన్స్ మండల ప్రధాన కార్యదర్శి, యుగంధర్, ఉపాధ్యక్షుడు, రాముడు, చాంద్, వెంకటేష్, ఉరుకుందు, శ్రీను, వీరేష్, ఖాసీం, జానీ, షఫీ, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాజులూరు మండలంలో మరో బృహత్తర కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకుల శ్రీకారం



తూర్పు గోదావరి ( జనస్వరం ) : రామచంద్రపురం నియోజకవర్గం, పెనుమళ్ళ గ్రామంలో తలాటం త్రిమూర్తులు కుటుంబానికి చెందిన అత్యంత నిరుపేద జీవితాన్ని గడుపుతున్నారు. తల దాచుకోవడానికి కనీసం అంటే కనీసం సరైన గూడు కూడా లేని పరిస్థితి. వాళ్ళు నివసించే శిథిలావస్థకు చేరుకున్న పూరి పాక ఎంత దైనీయంగా ఉందో మనం ప్రత్యక్షంగా చూడవచ్చు. గట్టిగా గాలి వాన వస్తే వారు పడే బాధ వర్ణనాతీతమనే చెప్పాలి. మొన్న కురిసిన అకాల వర్షాలకు మరింత దయనీయంగా మారింది వారి పరిస్థితి. ఇప్పుడున్న పరిస్థితిలో మనిషికి కూడు, గుడ్డ మరియు నీడ అనేది ఎంత అవసరమో మనందరికీ తెలిసిన విషయమే. ఒక కుటుంబాన్ని నిలబెట్టే ఈ బృహత్తర కార్యక్రమాన్ని మన పెనుమళ్ళ గ్రామ జనసేన నాయకుడు బత్తుల సూరిబాబు మరియు తలాటం గంగాధర్ దృష్టికి తీసుకు రావడం జరిగింది. ఇదే విషయాన్ని నియోజకవర్గానికి చెందిన NRI శ్రీ అనిశెట్టిస్వామి గారితో చర్చించగా ఆయన వెంటనే స్పందించి పెద్ద మనసుతో దీనికి పూర్తి స్థాయిలో సహకరించడానికి ముందుకు రావడం జరిగినది. దీనిని సాధ్యమైనంత త్వరగా ఇల్లు కట్టించడం పూర్తి చేసి ఆ కుటుంబానికి జనసేన పార్టీ తరపున అండదండలు అందివ్వడం జరుగుతుంది. ఈ బృహత్తర కార్యక్రమానికి తమ వంతు సాయంగా స్వచ్ఛందంగా శ్రమదానం చేసి ఇంటిని నిర్మించడానికి ముందుకు వచ్చిన తాపీ కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనిశెట్టిస్వామి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా అండగా ఉంటానని, పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో ముందుకు సాగుతానని అన్నారు. ఈ కార్యక్రమం నా చేతుల మీదుగా జరగడం ఆనందాన్ని కలిగిస్తోందన్నారు.

## జనసేన వీర మహిళలను భయభ్రాంతులకు గురి చేస్తున్న అధికార పార్టీ నాయకులు



రాజమండ్రి ( జనస్వరం ) : రాజమండ్రి జనసేన వీరమహిళ శ్రీమతి పాలేపు కళ్యాణి సాయిని YSRCP పార్టీ అనుచరులు రాత్రి సమయం అని చూడకుండా మహిళ ఇంటికి వచ్చి భయభ్రాంతులకు గురిచేసారు. చేతిలో ఉన్న ఫోన్ కూడా బద్దలుకొట్టి హెచ్చరిస్తూ విజయదశమి రోజున శుభాకాంక్షలు తెలుపుతూ పెట్టిన బ్యానర్ ఇలాంటివి ఇంకెప్పుడు పెట్టకూడదని హెచ్చరిస్తూ భయాందోళనకు గురి చేశారు. జనసేన పార్టీ నుండి వీరమహిళల తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు శ్రీమతి సరోజ పోలసపల్లి వ్యాఖ్యానించారు. వీరమహిళ శ్రీమతి పాలేపు కళ్యాణి సాయి ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పి ఓదార్చడం జరిగింది.


## మంత్రి అనిల్ కుమార్ ను బర్తరఫ్ చేయాలి

( మొదటి పేజీ తరువాయి )

మీడియా సమావేశం నిర్వహించి డ్యాం పగుళ్లు వచ్చిందని, అలాగే అక్కడ ఒక పెద్ద గొయ్యి లాగా ఏర్పడిందని, తద్వారా డ్యాం పూర్తిగా దెబ్బ తినే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేదు. ఇది డ్యామ్ రిహాబిలిటేషన్ అండ్ ఇంప్రూమెంట్ ప్రాజెక్ట్. కావున ప్రపంచ బ్యాంకు ఆర్థిక సాయంతో నడుస్తుంది. ఈ డ్యాం నిర్మాణానికి ఈ మరమ్మతులకు వనరులు సమకూర్చుకోవచ్చు. ఇప్పుడైతే ఈ ఏర్పాట్లకు పూడ్చుడానికి 60 కోట్లు సరిపోతుంది. అదే నిర్లక్ష్యం చేస్తే వందల కోట్లు ఖర్చు చేయవలసి వస్తుంది అని అన్నారు.

శ్రీశైలం విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి కూడా ఇపుడు శ్రీశైలం డ్యాం వద్ద గొయ్యి ఏర్పడిందని, ప్రమాదపుటంచున ఉన్న ఈ ప్రాజెక్ట్ మరమ్మత్తుల కోసం కనీసం రూ. 900 కోట్లు అయినా ఖర్చు అవుతుందని చెప్పడాన్ని బొలిశెట్టి సత్య గారు గుర్తు చేశారు. తెలంగాణాకు కూడా వాటర్ సప్లై కనెక్షన్ ఉంది కాబట్టి ఆ ప్రభుత్వం కూడా కొంత సొమ్ము భరించాలని, కేంద్ర సహాయం కోరుతూ జగన్ లేఖ పంపించడం మంత్రి అనీల్‌కు తెలియదా అని ప్రశ్నించారు. మంత్రి అనిల్‌కుమార్ మాటలు నిజమా? సీఎంజగన్ పంపించిన లేఖ అబద్ధమా? అంటూ బొలిశెట్టి సత్యగారు ఎద్దేవా చేశారు. ఈ రాష్ట్రానికి సేవ చేద్దామని ముందుకొచ్చిన రాజేంద్రసింగ్ చెప్పిన వాస్తవాలను పరిగణంలోకి తీసుకోకుండా ఆయన్ను అవమానించేలా మాట్లాడారని మంత్రి అనిల్ కుమార్‌పై మండిపడ్డారు. తక్షణమే ఆయన్ను తన మంత్రి పదవినుంచి బర్తరఫ్ చేసి, క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జనసేన పార్టీ ప్రతినిధి వన్నెంరెడ్డి సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర సమస్యలపై జనసేన కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శుల, జనసేన నాయకుల సమావేశం




విశాఖపట్నం ( జనస్వరం ) : జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ శంకర్, పర్యావరణ వేత్త, ప్రధాన కార్యదర్శి సత్య బొలిశెట్టి, జనసేన నాయకులు వన్నెంరెడ్డి సతీష్ కుమార్ లను విశాఖపట్నం పార్టీ కార్యాలయంలో నర్సన్నపేట నాయకులు మార్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ సమస్యలపై చర్చించడంతో పాటు, పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకుగాను శివ శంకర్ పలు సలహాలు సూచనలు అందించారు. త్వరలోనే నియోజకవర్గంలో నిర్వహించనున్న పలు కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. నర్సన్నపేట నియోజకవర్గ జనసైనికులతో చర్చాగోష్ఠి నిర్వహించి వారు పలు సమస్యలను చర్చించారు. ఈ కార్యక్రమంలో శివ శంకర్, సత్య బొలిశెట్టితో పాటు నర్సన్నపేట సీనియర్ నాయకులు జయరాం, ఉత్తరాంధ్ర జనసేన పార్టీ సమన్వయకర్త పేడాడ రామ్మోహన్, నర్సన్నపేట జనసైనికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయరాం మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు తానూ ఒక జనసైనికునిగా ప్రతి గ్రామంలో పర్యటించి అక్కడి సమస్యలను అవగాహన చేసుకుంటానన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాల్ని, జనసేన పార్టీ సిద్ధాంతాల్ని ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు పలు కార్యక్రమాలు రూపకల్పన చేయబోతున్నట్లు ఆయన చెప్పారు. ఉత్తరాంధ్ర పార్టీ సమన్వయకర్త రామ్మోహన్ సూచనల మేరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తామని జయరాం తెలిపారు.

## జనసేన నాయకులు నాగబాబు గారి పుట్టిన రోజు సందర్భంగా త్యాడ రామకృష్ణ రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



విజయనగరం ( జనస్వరం ) : జనసేన పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యులు, శ్రీ కొణిదెల నాగేంద్ర బాబు గారి పుట్టినరోజు సందర్భంగా విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, త్యాడ రామకృష్ణారావు(బాలు) ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, విజయనగరం పట్టణ నిరాశ్రయుల వసతి గృహంనందు గురువారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన నాయకురాలు, జనసేన రాష్ట్ర పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యురాలు శ్రీమతి పాలవలస యశస్వి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా యశస్వి గారు మాట్లాడుతూ చిరంజీవి గారి అభిమానులనగానే ఠక్కున గుర్తుచ్చేది రక్తదానం, నేత్రదానం అని, అటువంటి మెగాస్టార్ చిరంజీవి గారి ఆశయాలతో ఎన్నోరకాల సేవాకార్యక్రమాలతో ముందుకెళ్తూ జిల్లా చిరంజీవి యువత ఆదర్శంగా ఉన్నారనడంలో అతిశయోక్తి కాదని అన్నారు. చిరంజీవి పేరుతో కాకుండా నాగేంద్ర బాబు, పవన్ కళ్యాణ్ స్వశక్తితో కష్టపడి సినీరంగంలో పేరుప్రఖ్యాతులు తెచ్చుకున్నారని, ఇటువంటి త్రిమూర్తులు లాంటి మెగాఫ్యామిలీని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయబాటలో మెగాఫ్యామిలీ అభిమానులు పయనించడం అభినందనీయమని అభిమానులసేవలను గూర్చి ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా చిరంజీవి యువత ముఖ్యనాయకులు కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, ఝాన్సీ వీరమహిళ గాయత్రి గారు, జిల్లా చిరంజీవి యువత సభ్యులు, జనసైనికులు లోపింటి కళ్యాణ్, దాసరి యోగేష్, పళ్లెం కుమారస్వామి, ఎర్నాగుల చక్రవర్తి, రౌతు సతీష్ గారు, కిలారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి రూరల్ మండలంలో కృష్ణయ్య ఆధ్వర్యంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం




తిరుపతి ( జనస్వరం ) : జయదశమి సందర్భముగా చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తిరుపతి జనసేన నాయకులు సి. కృష్ణయ్య గారు పాల్గొన్నారు. జనసేన నాయకులు కృష్ణయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పు కోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహాభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. దేశానికి యువత ప్రధాన సంపద బలమైన ఆయుధంలాంటి వారని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని అన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 50 మంది జనసైనికులు పాల్గొన్నారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్ ను అబివృద్ధి చెయ్యండి : టెక్కలి కణితి కిరణ్

( మొదటి పేజీ తరువాయి )

ఉన్నప్పటికి, నేటికీ అభివృద్ధికి దూరంగా ఉండిపోయింది. ప్రస్తుత ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలను వాణిజ్యపరంగా అబివృద్ధి చేయాలని ఆశిస్తున్న ఈ తరుణంలో ఈ రైల్వేస్టేషన్ అబివృద్ది చెందితే ఈ ప్రాంత రైతాంగానికి, వర్తకులకు, ప్రజలకు ఉపయోగపడుతుంది అని తెలిపారు. ఈ రైల్వే స్టేషన్ అభివృద్ధి చెందడం వల్ల చుట్టూ పక్కల గ్రామాలకు, దూర ప్రాంతాలకు రవాణా సౌకర్యం అందుబాటులో ఉంటుందని అన్నారు. తద్వారా ప్రయాణికులకు దూర ప్రాంతాలకు ప్రయాణ మార్గం సులువు అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో హరిశ్చంద్రపురం జనసేన ఎంపీటీసీ అభ్యర్థి రమేష్, తర్లీపేట ఎంపీటీసీ అభ్యర్థి శ్రీను, ముడిదాన రాంప్రసాద్, కొత్తూరు హరి, లఖినేని చైతన్య, సాయి, స్వాధీన్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురం నియోజకవర్గం ద్రాక్షారామ గ్రామంలో పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



తూర్పు గోదావరి ( జనస్వరం ) : రామచంద్రపురం నియోజకవర్గం ద్రాక్షారామ మెయిన్ రోడ్డు బస్టాండ్ దగ్గర విజయదశమి సందర్భంగా అమలాపురం పార్లమెంటరీ జనసేన పార్టీ MP అభ్యర్థి శేఖర్ గారు, రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ద్రాక్షారామ గ్రామ వాస్తవ్యులు శ్రీ కంచెర్ల వెంకటేశ్వరరావు గారి సహకారంతో ఏర్పాటు చేయడమైనది. జెండా ఆవిష్కరణ చేసి, కేకు కట్ చేశారు. జనసేన నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవరికి ఎక్కడ కష్టం వచ్చిన జనసేన పార్టీ గుర్తుకు వస్తోంది అని తెలియజేశారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వీరమహిళలు జనసేన రాష్ట్ర లోకల్ బాడీ ఎలక్షన్ కమీటీ మెంబర్ సరోజ పొలసపల్లి గారు, ముత్యాల జయలక్ష్మి, పిల్లా రమ్య జ్యోతి, రామచంద్రపురం జనసేన నాయకులు నారపురెడ్డి పార్థసారథి, బంగారాజు, శ్రీ అన్యం రాము, ముప్పనపల్లి గణేష్, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## మండపేట నియోజకవర్గంలో జనసేన పార్టీలోకి చేరికలు



మండపేట ( జనస్వరం ) : మండపేట నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ నాయకత్వంలో కోరుమిల్లికి చెందిన పలువురు నాయకులు జనసేనలో చేరారు. కపీలేశ్వరపురం మండలం వైస్సార్సీపీ మాజీ అధ్యక్షుడు ఆచంట సత్యనారాయణ, సుంకర చిన్న ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన సుమారు 120 మంది కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## జనసేన ప్రెస్ నోట్స్

### పోలవరం ప్రాజెక్ట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించాలి

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం విషయంలో ఇప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ, 2019 వరకూ పాలించిన టీడీపీ స్వార్థపూరితంగా వ్యవహరించడం వల్లే ప్రతిష్టంభన నెలకొందని జనసేన పార్టీ అధికార ప్రతినిధి శ్రీ కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఆ రెండు పార్టీలు తమ తమ వాదనలతో దోబూచులాడుకొంటూ అసలు ప్రాజెక్టును పక్కన పెడుతున్నాయి అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ వేగంగా పూర్తి చేసే విషయంలో ఉదారంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జాతీయ ప్రాజెక్ట్ కాబట్టి కేంద్రం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. గత ప్రభుత్వ కాలంలోనూ, ఇప్పటి ప్రభుత్వం కాలంలో అధికారంలో ఉన్న పార్టీలు కమీషన్ల కోసం చూసుకోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చింది అన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరంలో తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ నాయకులు విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీ కందుల దుర్గేష్ మాట్లాడుతూ "పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే విషయంలో 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ- నిధులు కేంద్రం ఇస్తే నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని కేంద్రాన్ని ఒప్పించింది. ఆ మేరకు కొంత మేరకు పనులు చేసింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ఆ పనుల్లో అవినీతి చోటు చేసుకొంది అని నిర్మాణం ఆపివేసింది. ఆ తరవాత రివర్స్ టెండరింగ్ అని పనులు మొదలుపెట్టి అంగుళం మేర కూడా చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ యేడాదిన్నర కాలంలో ప్రాజెక్ట్ విషయంలో సాధించిన పురోగతిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. పోలవరం ప్రాజెక్టు విషయంలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు ప్రత్యేక దృష్టితో ఉన్నారు. ముంపు మండలాల ప్రజల పట్ల, నిర్వాసితుల సమస్యలపైనా ఎంతో సానుకూలంగా తొలి నుంచి మాట్లాడుతున్నారు. వారికి సరైన పునరావాసం కల్పించాలని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం న్యాయబద్ధమైన పరిహారం ఇవ్వాలని ముందు నుంచి డిమాండ్ చేస్తున్న నాయకుడు శ్రీ పవన్ కల్యాణ్ గారు. అదే విధంగా ప్రాజెక్ట్ వ్యర్థాలను డంప్ చేయడం వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం కోసం గట్టిగా ప్రభుత్వాన్ని నిలదీసి ఆ రైతుల పక్షం వహించారు. పోలవరం ప్రాజెక్ట్ సకాలంలో పూర్తి చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని మా రాష్ట్ర నాయకత్వం బీజేపీ నాయకులతో, కేంద్ర మంత్రులతో చర్చిస్తుంది. ఈ ప్రాజెక్టు సత్వరమే పూర్తి చేసేందుకు మేము, మా మిత్ర పక్షం బీజేపీ కలిసికట్టుగా, సమన్వయంతో ముందుకు వెళ్తాం అని అన్నారు.

### ఆర్. అండ్ ఆర్. ప్యాకేజీపై దృష్టిపెట్టాలి

ప్రాజెక్టు మూలంగా తమ ఊళ్లను, ఇళ్లను, జీవనాన్ని, సంస్కృతిని కోల్పోతున్న గిరిజనులు, ముంపు మండలాల ప్రజల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి పునరావాస ప్యాకేజీని అమలు చేయాలి. రాష్ట్ర మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ గారు మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ బాధ్యత కేంద్రానిదే... కాని పక్షంలో రాష్ట్రం పూర్తి చేస్తుంది అన్నారు. ఈ విషయంలో రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్తుందో చెప్పాలి. పునరావాసం, పరిహారం ప్యాకేజీలు పూర్తి కాకుండా ప్రాజెక్ట్ అవ్వదు. ఈ విషయంలో అన్ని పార్టీలు రాజకీయాలకు అతీతంగా స్పందించాలి. ఇది మానవతా దృక్పథంతో కూడుకున్న అంశం. కేంద్రం తప్పకుండా పోలవరం విషయంలో సానుకూలంగా ఉంటుంది. ఇది బహుళార్థక సాధక ప్రాజెక్ట్. రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచిన జాతీయ ప్రాజెక్ట్. 5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ, కేంద్ర జల సంఘం ఈ ప్రాజెక్ట్ విషయంలో చొరవ చూపాలి. ఈ ప్రాజెక్ట్ విషయంలో జనసేన పార్టీ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తుంది" అన్నారు.

### ఆంధ్ర ప్రదేశ్ జీవం పోలవరం

మండపేట నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ శ్రీ వేగుళ్ళ లీలాకృష్ణ మాట్లాడుతూ "ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జీవం పోలవరం. సాగు అవసరాలకీ, తాగు నీటికీ, విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడే ఈ ప్రాజెక్ట్ పూర్తయి రాష్ట్ర స్వరూపం, ఆర్థిక స్వరూపం ఎంతో మారతాయి. ఇలాంటి ప్రాజెక్ట్ పూర్తిపై రాష్ట్ర ప్రజల ఆశలు అడియాసలు కాకూడదు. గతంలో అధికారంలో ఉన్న టీడీపీ, ఇప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ చేస్తున్న తప్పిదాల వల్ల, ఆ పార్టీల కమీషన్ల వ్యవహారాల వల్లే పోలవరం ప్రాజెక్ట్ విషయంలో సందిగ్ధత ఏర్పడింది. అన్నపూర్ణ లాంటి ఉభయ గోదావరి జిల్లాలకు పోలవరం ప్రాజెక్ట్ పూర్తి ఎంతో అవసరం. ఈ విషయంలో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు మొదటి నుంచి ఎంతో సానుకూలంగా ముందుకు వెళ్తున్నారు. ప్రజలకు న్యాయం చేసేందుకు మా నాయకత్వం నిర్దేశించిన విధంగా ముందుకు వెళ్తాం" అన్నారు. సానుకూలంగా ముందుకు వెళ్తున్నారు. ఈ సమావేశంలో జనసేన పి.ఏ.సి. సభ్యులు శ్రీ పితాని బాలకృష్ణ శ్రీ పంతం నానాజీ, జిల్లా నాయకులు శ్రీ శెట్టిబత్తుల రాజబాబు, శ్రీ డి.ఎం.ఆర్.శేఖర్, శ్రీ బండారు శ్రీనివాస్, శ్రీ తుమ్మల బాబు, శ్రీమతి మాకినీడు శేషుకుమారి, శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్, శ్రీ అత్తి సత్యనారాయణ, శ్రీ పాటంశెట్టి సూర్యచంద్ర, శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్, శ్రీ వై.శ్రీను పాల్గొన్నారు.

### తంటికొండ ప్రమాదం దిగ్భ్రాంతికరం

తూర్పుగోదావరి జిల్లా తంటికొండ ఘాట్ రోడ్డులో చోటుచేసుకున్న ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారనే వార్త కలచివేసింది. ఆనందంగా పెళ్లి వేడుకకు హాజరై వస్తున్నవారు ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోవడం దిగ్భ్రాంతికరం. మృతుల కుటుంబాలకు నా తరఫున, జనసేన తరఫున ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను, తూర్పుగోదావరి జిల్లా అధికారులను కోరుతున్నాను. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తగినసహాయం అందించి ఆదుకోవాలని పవన్ కళ్యాణ్ కోరారు.

### టాక్సీ యజమానులు, డ్రైవర్లను ఆదుకోవాలి

కరోనా మూలంగా తలెత్తిన లాక్ డౌన్, ఇప్పుడు భారీ వరదల మూలంగా టాక్సీలపై ఆధారపడిన ఆ వాహనాల యజమానులు, డ్రైవర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా టాక్సీ డ్రైవర్లుగా సుమారు 4లక్షల 50వేల మంది ఉపాధి పొందుతున్నారు. ఐటీ, ఇతర పరిశ్రమలు ఎక్కువగా కేంద్రీకృతమైన హైదరాబాద్ నగరంలో ఈ రంగాన్ని కరోనా, ఇప్పుడు వరదలు దెబ్బ తీశాయి. తాము పడుతున్న కష్టాలను టాక్సీ యజమానులు, డ్రైవర్లు జనసేన దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు తెలంగాణ స్టేట్ టాక్సీ మరియు డ్రైవర్స్ జేఏసీ తమ సమస్యలు వివరిస్తూ, తగిన ఉపశమనం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కలిగించాలని కోరుతూ వినతి పత్రాన్ని పార్టీ కార్యాలయంలో అందచేసింది. టాక్సీ యజమానులు చెల్లించాల్సిన ఆరు నెలల పన్నులు రద్దు చేయడంతో పాటు బోర్డర్ టాక్స్ ను కూడా మినహాయిస్తే తమకు వెసులుబాటు వస్తుందని కోరుతున్నారు. అదే విధంగా డ్రైవర్లు సొంతంగా ఒక టాక్సీ కలిగి ఉన్నా తెల్ల రేషన్ కార్డు తొలగించడం వల్ల ఇబ్బందులుపడుతున్నారు. ఆ కార్డులను పునరుద్ధరించి తగిన లబ్ధి చేకూర్చాలి. ఆన్లైన్ క్యాబ్ సర్వీస్ సంస్థలు సైతం సాధారణ స్థితి నెలకొనే వరకూ తమ కమీషన్లను తగ్గించుకోవాలన్నది డ్రైవర్ల డిమాండ్. ఈ అంశంపైనా తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించాలి. లక్షల కుటుంబాలకు జీవికగా ఉన్న టాక్సీ నిర్వహణ రంగాన్ని నిలబెట్టే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

### చిత్రావతి ముంపు బాధితులపై మానవత్వం చూపించరా?

అనంతపురం జిల్లాలో చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామాల ప్రజలకు పరిహారం, పునరావాసం, భృతి ప్రక్రియ పూర్తి చేయకుండానే ఇళ్లు ఖాళీ చేయాలని ప్రభుత్వం ఒత్తిడి చేసి, ఇళ్లు కూల్చడం అప్రజాస్వామిక చర్య. ఇళ్ళలో మనుషులు ఉండగానే జేసీబీలతో కూల్చి అందులో ఉన్నవారిని ఆసుపత్రుల పాలు చేయడం దుర్మార్గం. భయభ్రాంతులకు గురి చేసి ఊరిని ఖాళీ చేయించాలి అనుకోవడం పాలకుల్లో నిండిన నియంతృత్వ పోకడలను తెలియచేస్తోంది. ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని మర్రిమాకులపల్లె గ్రామంలో చోటు చేసుకున్న ఘటనలు బాధాకరంగా ఉన్నాయి. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో మునిగిపోయే ప్రాంతాల్లో ఇప్పటికీ పరిహారం, పునరావాసం ఇవ్వకుండా ముందుకు వెళ్ళాలి అనుకోవడం చట్ట వ్యతిరేకం. మర్రిమాకులపల్లెలో ఇంట్లో ఉన్నవారిని కూడా పట్టించుకోకుండా కూల్చివేతలు చేయడం వల్ల మూడేళ్ల పసి బిడ్డ నాగచైతన్య, వృద్ధురాలు శ్రీమతి పార్వతమ్మ గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. ఇదేమని అధికారులను ప్రశ్నించినవారిపై కేసులు నమోదు చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరితో ఉందని అర్థం అవుతోంది. మానవ హక్కులను ఉల్లంఘిస్తూ - ఇళ్లలో కుటుంబాలు ఉండగానే కూల్చివేతలు మొదలుపెట్టిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. మర్రిమాకులపల్లె ప్రజలను పరామర్శించేందుకు వెళ్తున్న మా పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి గారిని గృహ నిర్బంధంలో ఉంచడాన్ని ఖండిస్తున్నాం బాధితులకు బాసటగా లేకుండా చేయాలనే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలి. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సంబంధించి మర్రిమాకులపల్లె, పి.సి.రేవు, సి.సి.రేవు గ్రామాలవారికి చట్టబద్ధంగా పరిహారం, పునరావాసాల ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలి. అలాగే 18 ఏళ్ళు నిండినవారికి రూ.10 లక్షల భృతి ఇవ్వడంలోనూ అధికారులు మెలికలుపెడుతున్నారు. 2020 నాటికి 18సం. నిండిన ప్రతి ఒక్కరిని ఆ భృతికి అర్హులుగా ప్రకటించాలి. ఈ ప్రక్రియను పూర్తి చేసిన తరవాతే ముంపు గ్రామాల వారిని ఖాళీ చేయించాలి. చిత్రావతి ముంపు బాధితులపై మానవత్వం చూపించాలి.

## జనసైనిక్ పంచ్

**ఓబులేసు సాకే** (జనసైనికుడు)

» ప్రభుత్వాలు ప్రజలకు ఇవ్వాల్సింది ఉచిత పథకాలు కాదు, స్వయం శక్తితో ఎదిగేలా ప్రోత్సాహకాలు కలిగించాలి.

» కానుకలు ఇస్తూ పోతే జీవితాంతం కావాలని కోరుకుంటారు ప్రజలు. వారికి కావాల్సింది ఉద్యోగాలు, జీవితంపై భరోసా.

### శ్రీ బండి సంజయ్ గారి అరెస్ట్ అప్రజాస్వామికం

భారతీయ జనతా పార్టీ తెలంగాణ అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ శ్రీ బండి సంజయ్ కుమార్ గారిని పోలీసులు అరెస్ట్ చేయడం దుందుడుకు చర్య. దుబ్బాక ఉప ఎన్నిక నేపథ్యంలో శ్రీ బండి సంజయ్ గారిపైనా, బీజేపీ నాయకులపైనా పోలీసుల చర్యలు పలు సందేహాలకు తావిస్తోంది. ఉద్రిక్తతలకు తావిచ్చే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. ఎన్నికల నియమావళిని, నిబంధనలను అన్ని పార్టీలకు ఒకేలా వర్తింపచేయాలి. పోటీలో ఉన్న బిజేపీ అభ్యర్థినీ, శ్రేణులనుభయభ్రాంతులకు గురి చేసే విధంగా వెళ్లడం గర్హనీయం. శ్రీ బండి సంజయ్ గారి అరెస్ట్ అప్రజాస్వామికం. ఈ అరెస్టును ఖండిస్తున్నాం.

## జనసేనాని స్ఫూర్తితో విశాఖలో దివ్యాంగులకు 4 వీల్ చైర్స్ అందించిన జనసైనికుడు నీలం రాజు



విశాఖపట్నం ( జనస్వరం ) : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో అనగారిన వర్గాలైన దివ్యాంగులకు 4 వీల్ ను జనసైనికుడు నీలం రాజు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి టి. శివశంకర్ గారు హాజరయ్యారు. వైజాగ్ కొబ్బరి తోట పలు ప్రాంతంలో జనసేవా కార్యక్రమాలు చేసిన రాజు వారి మిత్రులకు ధన్యవాదాలు తెలియజేసిన తమ్మిరెడ్డి శివశంకరరావు గారు. జనసేన నాయకులు మాట్లాడుతూ ఎక్కడ ఏం కష్టం వచ్చినా జనసైనికులు అండగా ఉంటున్నారని, మనం కళ్ళారా చూస్తున్నామని అన్నారు. ఈ కరోనా విపత్కర సమయంలో జనసేవ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు అందించారని, అలాగే దాదాపుగా 750+ ఆక్సిజన్ సిలెండర్లను అందించి ప్రజల మన్నలను పొందారన్నారు. నీలం రాజు మాట్లాడుతూ జనసేనాని స్ఫూర్తితో ముందుకు సాగుతున్నానని, విజయదశమి రోజున దివ్యాంగులకు వీల్ చైర్స్ అందించి వారికి ఆనందాన్ని పంచడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బొడ్డేపల్లి రఘు వన్నెంరెడ్డి, సతీష్ కుమార్, పి శివప్రసాద్, గోపికృష్ణ(GK), నరేష్, వీరు, లుక్స్ గణేష్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## రోజువారీ జీవనం సాగించే మదన్ కు తోపుడు బండిని సహాయం చేసిన సర్వేపల్లి నియోజకవర్గ జనసేన నాయకులు



సర్వేపల్లి ( జనస్వరం ) : సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలం వుసపల్లి గ్రామానికి చెందిన మదన్ ప్రతిరోజు సమోసాలు మరియు పానీ పూరి సైకిల్ పై పెట్టుకొని అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవితాన్ని గడుపుతున్నాడు. అయితే దానిపైన వచ్చేటువంటి రూపాయి కుటుంబ పోషణకు చాలా కష్టం గా వుండేది. ఒక రోజు జనసేన పార్టీ పొదలకూరు మండలంలో లోకేష్ నాయుడు అతనితో మాట్లాడటం, ఆ సందర్భంలో ఆయన కష్టాలను అతనికి తెలియజేయడం దాంతో అతని మనసు చలించి జనసేన నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆ కుటుంబ పోషణ నిమిత్తం ఒక బండి ని తయారు చేసి ఇవ్వడం జరిగింది. పొదలకూరు మండలం సిఐ గంగాధర్ రావు గారి చేతుల మీదగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు మాజీ పార్లమెంటరీ కమిటీ మెంబర్ పోలంరెడ్డి ఇందిరా గారు మరియు లోకేష్ నాయుడు, కొప్పాల నవీన్, జయకృష్ణ, కోంగి గణేష్, పూర్ణ, విష్ణు సాయి తదితరులు పాల్గొన్నారు.

## హీర మండలంలోని రిక్షా కార్మికుల పోరాటానికి జనసేన పార్టీ అండగా




శ్రీకాకుళం ( జనస్వరం ) : శ్రీకాకుళం హీర మండలంలోని రిక్షా కార్మికుల కష్టాలు తమ ఆవేదనలు హీరమండలంలో జనసేన పార్టీ నాయుకుల దృష్టికి తీసుకొచ్చారు. ఇదివరకే తమ కష్టాలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళిన పట్టించుకోలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి స్పందిస్తూ సుమారు 80 కి పైగా రిక్షా కార్మికులతో కలిసి ర్యాలీగా వెళ్ళి మండల MRO గారికి వినతి పత్రం అందివ్వడం జరిగింది. ఈ YCP ప్రభుత్వం ఉచిత పథకాలు అని YCP నాయుకులుకు ఆదాయం తెచ్చి పెట్టే పథకాలు ఎన్నో ప్రవేశ పెట్టింది. కానీ, తమ రక్తం చిందించి అతి కష్టంగా కుటుంబాలను నెట్టుకొస్తున్న ఈ రిక్షా కార్మికులను మాత్రం మరిచిపోయింది అంటూ మీ సమస్య మా అధినేత పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని హామీ ఇచ్చారు.

## అగ్ని ప్రమాదానికి గురైన కుటుంబానికి రూ.24,216 ఆర్థిక సహాయం చేసిన మోపిదేవి మండల జనసైనికులు



కృష్ణా ( జనస్వరం ) : కోసూరువారిపాలెం గ్రామంలో అగ్నిప్రమాదంలో గరికిపాటి వెంకటేశ్వరరావు గారి గృహం పూర్తిగా దగ్ధమై కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో బయటకు వచ్చారు. ఈ ఘటన తెలుసుకున్న మోపిదేవి మండల జనసేన పార్టీ వారు గత 5 రోజులు నుండి దాతలు నుండి సహాయం కోరగా నియోజకవర్గ NRI శ్రీ బొండడా రాగేష్ 5000 మరియు IT టీం బెంగళూరు జనసేన వారు 3000 అలాగే నియోజకవర్గ జనసేన కార్యకర్తలు మరియు మోపిదేవి మండల జనసేన కార్యకర్తలు సహాయం మొత్తం 24,216 రూపాయలను లను బాధిత కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి మండల జనసేన నాయకులు, జనసైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వంత నిధులతో నీటి పైపు లైన్లకు మరమ్మత్తులు అందించిన జనసేన నాయకుడు పొట్నూరు లక్ష్మి నాయుడు



శ్రీకాకుళం ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలంలో కృష్ణాపురం గ్రామంలో తాగునీటి సరఫరా పైపు లైను లీక్ అవడంతో ఇటు ప్రభుత్వం గాని, ఇటు నాయకులు గాని పట్టించుకోలేదు. ప్రజలు పది రోజులు నీరుకోసం ఇబ్బందులు పడుతుంటే జనసేనపార్టీ నాయుకులైన జనసేన యంపీటీసీ అభ్యర్థి పోట్నూరు లక్ష్మునాయుడు, నడుపూరు శంకర్రావు రంగంలోకి దిగి తమ స్వంత నిధులతో పైపులు కొని పైపులైను బాగుచేసి ప్రజలకు నీరునీ అందించారు. ప్రజలకు సేవచేయాలనే దృక్పథంతో ప్రజలకు నేరుగా సేవ చేయాలనే ఉద్దేశ్యంతో నీరు అందించాము అని అన్నారు. రణస్థలం మండలంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా ఆదుకుంటామని అని అన్నారు. పార్టీ బలోపేతం కోసం కష్ట పడుతున్నామని చెప్పారు. జనసేన కార్యకర్తలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న అప్పల రాజుకి రూ. 30000 ఆర్థిక సహాయం అందించిన మాడుగుల జనసైనికులు



మాడుగుల ( జనస్వరం ) : మాడుగుల నియోజకవర్గం, బైలపూడి గ్రామానికి చెందిన స్వీపర్ పట్నాల అప్పలరాజుకి మెదడులో నరాలు చిట్లి ఆపరేషన్ చేయాల్సి రావడంతో, నియోజకవర్గ జనసైనికుల ఆర్థిక సహాయంతో 30 వేల రూపాయలు మరియు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందించడం జరిగింది. ఈ సహాయానికి విరాళాలు ఇచ్చిన జనసైనికులందరికీ దన్యవాదాలు తెలిపారు అప్పలరాజు కుటుంబ సభ్యులు. మాడుగుల జనసైనికులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి కష్టం వచ్చినా ఆదుకుంటామని, జనసైనికులను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తామని అన్నారు. సహాయం చేయడమే కాదు పార్టీని కూడా బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు. మాడుగుల జనసేన పార్టీ అభ్యర్థి లేకున్నా కూడా సేవా కార్యక్రమాలను చేయడం హర్షణీయం అని పలువురు జనసేన నాయకులు అభినందిస్తున్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం ✍
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl